జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




గురువారం 3 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షునిగా పెంట రమేష్ .



రాజపేట, ఎప్రిల్ 2(ప్రజా జ్యోతి)యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షునిగా పెంట రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు మొగుళ్ళ రాజిరెడ్డి, దండబోయిన గణేష్ యాదవ్ లు ధృవీకరణ పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన పెంట రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి, నూతన అధ్యక్షులు సూదగాని శ్రీహరి, ఐరెని కృష్ణ , కోన్నె వేంకటేశం, దండబోయిన గణేష్ యాదవ్, బి.రేణుక, శారసి సంతోష , బొందుగుల నవిత,కె.కనకరాజు, గొట్టిపాముల సాయికృష్ణ,ఎర్రగుంట కిరణ్, డప్పు వీరాస్వామిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.





# తాళి కట్టు శుభవేళ...

**- ఏప్రిల్లో వరుసగా మంచి ముహూర్తాలు**

**-14వ తేదీ నుంచి 30 వరకు 9 రోజుల పాటు శుభఘడియలు**

**-ఆఫర్లతో ఆకట్టుకుంటున్న షాపింగ్ మాల్స్**

**-ఫంక్షన్ హాళ్లు, కేటరింగ్ కు పెరిగిన ధరలు**

నిడమనూరు, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది. సాధారణంగా నెలలో మూడు లేదా ఐదారు ముహూర్తాలు ఉంటాయి. కానీ, ఈసారి ఏప్రిల్ లో ఏకంగా 9 మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఇన్ని శుభ ముహూర్తాలు గతంలో ఏన్నడూ రాలేదు. 'శ్రీ విశ్వావసు'నామ సంవత్సరం ఆరంభంలో అంటే ఏప్రిల్13తో మూఢాలు ముగియనున్నాయి. ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ నెల చివరి వరకు బ్రహ్మాండమైన ముహూర్తాలు ఉండటంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది వివాహాలు జరగనున్నాయి.

**-తాళి కట్టు శుభవేళ...**

ఏప్రిల్ నెల మొత్తం మీద 9 పెళ్లి ముహూర్తాలు ఉన్నాయి. ఇన్ని ముహూర్తాలు చాలా అరుదుగా వస్తుంటాయి. సాధారణంగా ముహూర్తం కుదరాలంటే చాలా అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. జాతకాలు, గ్రహ స్థితులు, గోచారాలు, తారాబలం, వధూవరుల గణన, రాశి ఫలాల పొంతన.. ఇలా ఎన్నో అంశాలు కలిస్తేనే పెళ్లి ముహూర్తం కుదురుతుంది. ఏప్రిల్ 13వ తేదీ నాటికి మూఢాలు వెళ్లిపోతాయి.సూర్యుడు కుంభం నుంచి మీన రాశిలోకి ప్రవేశిస్తున్నాడు. అంటే ఏప్రిల్లో 13 తేదీ వరకు అంటే దాదాపు సగం రోజులు పెళ్లి ముహూర్తాలు లేవు. ఆ తర్వాతి సగం రోజులు అంటే కేవలం 16 రోజుల్లో 9 ముహూర్తాలు ఉండటం విశేషం.

**-బంగారం, వస్త్ర షాపులు కిటకిట**

వివాహాల సీజన్ మొదలు కావడంతో నగరంలోని బంగారం, వెండి, వస్త్ర దుకాణాలు కస్టమర్లతో కిక్కిరిసిపోతున్నాయి. పెళ్లి ముహూర్తాలు సమీపిస్తున్న నేపథ్యంలో నగలు, పట్టు చీరలకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. బంగారం ధరలు పెరిగినా వినియోగదారులు భారీ మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. షాపుల యాజమానులు కస్టమర్లను ఆకట్టుకునేందుకు ఆఫర్లతో సిద్ధమయ్యారు. అలాగే పెళ్లితంతులో బంగారం కీలకం. తాళిబొట్టు మొదలుకొని వధూవరుల కుటుంబాలు పెట్టే బంగాం చాలానే ఉంటుంది. ఈక్రమంలో ఏప్రిల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఎక్కువ ఉండటంతో ముందస్తుగానే విక్రయాలు చేస్తున్నారు.

**-ఫంక్షన్ హాళ్లు, కేటరింగ్ కు పెరిగిన డిమాండ్**

పెళ్లి ముహూర్తాల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వివాహానికి సంబంధించిన అన్ని సేవలకు భారీ డిమాండ్ నెలకొంది. ముఖ్యంగా ఫంక్షన్ హాళ్లు, కేటరింగ్, డెకరేషన్, ఫొటోగ్రఫీ, మ్యూజిక్ బ్యాండ్ తదితర సేవలు మూడు నెలల ముందుగానే బుక్ అయ్యాయి. ఫంక్షన్ హాళ్ల యజమానులు డిమాండ్ కారణంగా అద్దె రేట్లు పెంచగా, కేటరింగ్ సేవల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. లక్ష రూపాయలు ఉన్న ఫంక్షన్ హాళ్లు రూ.2 లక్షలకు పెరిగింది.

**-ఏప్రిల్లో ముహూర్తాలు ఎందుకు లేటు?**

హెూలి ముగిసినప్పటి నుంచి కొన్ని రోజులపాటు మూఢం ఉంది. ఇది సూర్యుడు కుంభరాశి నుంచి మీనరాశిలోకి ప్రవేశించే సమయం. ఈ సమయంలో వివాహేలు, గృహప్రవేశాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించరు. ఈనేపథ్యంలో ఏప్రిల్ 13 వరకు శుభముహూర్తాలు ఉండవని జ్యోతిష్యులు తెలిపారు. ఏప్రిల్ 13న మూఢం ముగుస్తుండటంతో ఏప్రిల్ 14 నుంచి వివాహే ముహూర్తాలు ప్రారంభం కానున్నాయి.

**-ఏప్రిల్ ల్లో పెళ్లి ముహూర్తాలు ఇవే**

14న(పాడ్యమి),16న(తదియ), 18న (పంచమి), 19న (షష్టి), 20న (సప్తమి, అష్టమి), 21న (అష్టమి, నవమి), 25న (ద్వాదశి), 29న (శుక్ల విదియ), 30న (శుక్ల తదియ)

**-దాంపత్య జీవితాన్ని ప్రభావితం చేసే శుభ క్షణంః శ్రీనివాస్ శర్మ, రాజన్నగూడెం**

ఏప్రిల్ 14 తర్వాత వచ్చే ముహూర్తాలు ఎంతో శుభప్రదం. ఉగాది తర్వాత కొత్త సంవత్సర ప్రభావంతో చైత్ర మాసంలో మంచి గ్రహస్థితులు ఏర్పడతాయి. అయితే, ముహూర్తం ఎంపిక చేసేటప్పుడు వధూవరుల రాశు లు, నక్షత్రాలను పరిశీలించుకోవడం అత్యంత అవసరం. ఏప్రిల్ 2025లో ఇన్ని ముహూర్తాలు రావడం చాలా అరుదు.

**-లేట్ అయితే రేట్లు డబుల్ః సాయిబాబా, సాయిబాబా టెంట్ హౌస్, నిడమనూరు, నల్లగొండ**


ఏప్రిల్ నెలలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువ ఉండటంతో ఫంక్షన్ హాల్, డెకరేషన్, క్యాటరింగ్లు జనవరిలోనే బుక్ అయ్యాయి. ఇప్పుడు చాలా మంది వచ్చి అడిగిపోతున్నరు. ఏప్రిల్లో పెళ్లిలు ఎక్కువ ఉండటంతో డిమాండ్ పెరిగింది. ఫంక్షన్ హాళ్లు కూడా గతంలో రూ.50 వేలుగా ఉండగా ఇప్పుడు రూ.80 వేలు, లక్ష చెబుతున్నారు. మండపం డెకరేషన్ రూ.40 వేలు నుంచి రూ.80 వేలకు పెరిగింది.

## నకిలీ మద్యం ముఠా గుట్టు రట్టు

### 1500 లీటర్ల స్పిరిట్ స్వాధీనం

నల్లగొండ జిల్లా:చండూరు ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)

నకిలీ మద్యం ముఠా గుట్టును టాస్ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు .మంగళవారం రాత్రి నాంపల్లి మండలం గానుగపల్లి శివారులోని ఓ పండ్ల వ్యాపారి తోటలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి వివరాలు 10లో..



## సూర్యాపేట జిల్లాలో 2,500 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణి

వివరాలు 4లో..



# కోదాడలో ఆర్వి ఫెర్టిలిటీ హాస్పిటల్ ప్రారంభం

**- పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**- సూర్యాపేట జిల్లా వైద్య అధికారి (డిఎంహెచ్వో) కోటాచలం**

**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి):** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూర్యాపేట జిల్లా వైద్య అధికారి(డిఎంహెచ్వో) కోటాచలం అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వి ఫెర్టిలిటీ హాస్పిటల్ ను పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు. ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం అలుక ప్రేమ్ కుమార్ గౌడ్, బెల్లంకొండ ప్రియాంక గౌడ్, ఆర్థోపెటిక్ బెల్లంకొండ భరత్ గౌడ్, డాక్టర్ కీర్తన గౌడ్ లను ఘనంగా సన్మానించారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, కోదాడ గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మండవ ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ సత్యనారాయణ గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండవ కృష్ణ ప్రసాద్ గౌడ్,డివిజన్ కార్యదర్శి కొండ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు ఓరుగంటి కిట్టు, పట్టణ వైద్యులు డాక్టర్ శ్రీపతి ప్రమీల, రాజేష్ రెడ్డి,ప్రసాద్, అభిరామ్ ,వైష్ణవి, పాల్గొన్నారు.ల

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**- మొత్తం 2343 మందికి 2339 మంది హాజరు నలుగురే గైర్హాజరు**

**- మొత్తం 99.82 శాతం విద్యార్థులు హాజరు**

**- పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి):**కోదాడ పట్టణంలో 10వ తరగతి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 11 సెంటర్లలో 2343 మందికి గాను 2339 మంది హాజరైనట్లు కేవలం నలుగురే గైర్హాజరైనట్లు తెలిపారు. సెంటర్లవారీగా తేజ స్కూల్ 153 మందికి 153 మంది హాజరు, బాలుర ఉన్నత పాఠశాల 234 మందికి 234 మంది హాజరు, శ్రీ చైతన్య శ్రీనగర్ కాలనీ 198 మంది కి 198 మంది సైదయ్య స్కూల్ 231 మందికి 230 మంది, సిటీ సెంట్రల్ 227 మందికి 227, కే టి ఎస్ 240 మందికి 240 మంది, సీసీ రెడ్డి 239 మందికి 239 మంది, ఎస్ఆర్ఎం స్కూల్ 167 మందికి 166 మంది జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ 239 మందికి 238 మంది శ్రీ వైష్ణవి స్కూల్ 240 మందికి 240 మంది సార్ ప్రేమ్ లో 175 కు 174 మంది హాజరైనట్లు తెలిపారు మొత్తం మీద 99.82 శాతం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రతి సెంటర్లో సిట్టింగ్స్ స్క్వాడ్లను, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల గట్టి బందోబస్తును, ఆరోగ్య కార్యకర్తల ద్వార వైద్య సహాయం, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారుల సహకారంతో ప్రశాంతంగా పరీక్షలు ముగిసాయన్నారు.

## ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎమ్మార్వో మెమోరండం ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్న సందర్భంగా అందులో ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది.ప్రతి రేషన్ షాప్ లో ఓపెనింగ్ రోజు. ఫ్లెక్సీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో వేయాలని మండల శాఖ నుంచి డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య యాస వెంకట్ రెడ్డి బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్ బొజ్జే పవన్ బిజెపి నాయకులు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శబ్బ పీస్ నరసింహారావు గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం**

**నిడమనూరు,ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):**ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను



సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.బుధవారం నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమనూరు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సూచనల మేరకు రైతులు తేమ, చెత్త, మట్టిలేని నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి,ముప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ ,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, ఉట్కూరు మాజీ సర్పంచ్ విజయ్,ముప్పారం,సోమవారిగూడెం గ్రామాల పార్టీ అధ్యక్షులు మైసయ్య, చర్కశంకర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి ,మేరెడ్డి వెంకటరమణ,బస్సప్ప, గణపురం వెంకన్న,కృష్ణయ్య,సింగం నాగయ్య,బోడ సైదులు, పల్లె బోయిన రామలింగయ్య,కొండేటి శంకర్, రాజు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, గ్రామస్థులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.



# పశు వైద్య శిబిరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**



**హాలియా,ఏప్రిల్2(ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. హాలియా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అధిక పశుసంపదను కలిగి ఉంటారని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలలో తమ పశు సంపదకు కావలసిన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశువులకు,గొర్రెలకు, గేదెలకు,మేకలకు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం వలన నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో కొరత ఉన్న పశు వైద్య సిబ్బందిని త్వరలోనే ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వైద్య శిబిరంలో 70 మంది రైతులకు చెందిన పశువులకు కావలసిన చికిత్స చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మార్కెట్ సూపర్వైజర్ ఖలీల్, మండల పశు వైద్యాధికారి మహిపాల్ రెడ్డి,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి,కార్యదర్శి పేలపూడి బాలకృష్ణ,వీరమల్ల శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్లు రఘుపతి రెడ్డి,షేక్ గౌస్, వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగుల బ్రహ్మారెడ్డి, అలుగుల రమణారెడ్డి, ఉడుతూరి కోటిరెడ్డి,పోషం వెంకట్ రెడ్డి,కోట నాగిరెడ్డి,ముట్టారెడ్డి,బూడిద ఏసు, బూడిద విజయ్,కనకరాజు, చంద్రయ్య,శ్రీరాములు, కృష్ణమాచారి మార్కెట్ సిబ్బంది, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ప్రక్రియకు జెమిలి ఎన్నికలు కీలకం

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా**

**తుంగతుర్తి, ఏప్రిల్ 2,(ప్రజా జ్యోతి):**ఒకే దేశం.. ఒకే ఎన్నిక అనేది భారత ప్రజాస్వామ్య ప్రక్రియకు ఎంతో కీలకమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా పేర్కొన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశం యొక్క ఎన్నికల ఖర్చు తగ్గుతుందని దేశ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. దేశంలో ఎప్పుడూ ఏదో ఒకచోట ఎన్నికల కారణంగా ప్రభుత్వాలు అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించకుండా ఎన్నికలపై మాత్రమే దృష్టి పెట్టడంతో అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు.అభివృద్ధి చెందిన అనేక దేశాలలో జమిలీ ఎన్నికలు ఉన్నాయని వన్ నేషన్ మన ఎలక్షన్ తో సమయం, ధనం వనరుల దుర్వినియోగం వృధా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కోఆర్డినేటర్ గుండ్ల సత్యనారాయణ, బండ రామారం మాజి సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య, కత్తుల నరేష్, పూసపల్లి శ్రీనివాస్, బొంకురి నవీన్, లింగస్వామి, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా బియ్యం, స్వీట్స్ పంపిణీ.

**మునగాల ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నగాల మండల కేంద్రానికి చెందిన వాసవి క్లబ్ సభ్యులు చెక్క కిషోర్ కుమారుడు వర్షిత్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో బియ్యం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రవీణ్, కోశాధికారి అఖిల్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



# జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గౌడ సంఘం నాయకులు**



**తుంగతుర్తి, ఏప్రిల్ 2,(ప్రజా జ్యోతి):**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మించిన జిల్లా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని 365 జాతీయ దారి పక్కన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, కొల్లు చిన్ని గౌడ్, పొదిల శ్రీరాములు గౌడ్, కునియాత్ నవీన్ కుమార్, గుండ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, తునికి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, తాడూరి సైదులు గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, పొడేటి రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఓ భృతి బాధాకరం.

**-ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్.**



**మునగాల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దారా శ్రీనివాస్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం మునగాల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వారి ఆత్మ శాంతి చేకూరాలని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శైలజ,కార్యాలయ సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికుడి ఆత్మహత్య

**- ప్రభుత్వం ఆటోనడిపే వారిని ఆదుకోవాలి**

**- ఆటో యూనియన్ అధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు**



**భువనగిరి,ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి)**కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికుడు పబ్బ శ్రావణ్ కుమార్ గౌడ్ పురుగు లమందు,తాగి బలవత్ మరణానికి,పాల్పడ్డాడు. వివరాల్లోకెళ్తే ఉచిత బస్సు వలన కొన్ని రోజులుగా కుటుంబ పోషణ భారంగా మారి అప్పుల బాధ భరిం చలేక,ఆటో ఫైనాన్సులు. కట్టలేక,పురుగుల మందు తాగి మృతి చెందాడు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు వలన,ఎంతో మంది ఆటో కార్మికులు బలవత్ మరణానికి పాల్పడుతున్నారు.ఇప్పటికైనాకాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆటో కార్మికుల పైన శ్రద్ధ వహించాలి.పబ్బ శ్రావణ్ కుమార్ గౌడ్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు నిరసనగా భువనగిరిలోని.జిల్లా ఏరియా హాస్పిటల్ నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు భారీనిరసన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ నాయకులు.మాట్లాడుతూ తక్షణమే మిత్రుడు శ్రావణ్ కుమార్ కుటుంబాన్నికాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకొని 25 లక్షల రూపాయల,ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో నా యూనియన్ నాయకుడు.తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు.జై భీమ్ ఆటో యూని యన్ జిల్లా అధ్యక్షులు ఎలవర్తి శ్రీనివాస్. ఉపాధ్యక్షుడు గూడా నర్సింగ్ రావుజై భీమ్ స్వర్ణ గిరి అధ్యక్షుడు,ఎస్.కె నిజాం ప్రధాన కార్యదర్శి.ఎండి మజీద్,ఎస్.కె జాంగిర్.యాట మధు,స్వర్ణ గిరి మాజీ అధ్యక్షులు,తారాల ఉపేందర్ మరియు స్వర్ణ గిరి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మర్రి శివ కుమార్,ఉపాధ్య క్షులు బోడ స్వామి కోశాధికారి ఎడ్ల నరేష్ఉపాధ్యక్షుడు తిరుమణి శివ,సహాయ కార్యదర్శి,గోపరాజు గణేష్ ప్రధాన కార్యదర్శి మాటూరి దుర్గ ఆటో యూని యన్ సభ్యులు,బాసని నవీన్ జనగాం మధు ఇట్టబోయిన గణేష్ జిట్టా సత్యనారాయణ ఆకుల,రాజు భాస్కర్ రెడ్డి పాశం రాజు పొట్ట నరేష్. బక్కని ఉప్పలయ్య తదితర ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం




**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)** విద్యా వ్యవస్థ పై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరి నశించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు మెయిన్ రోడ్డు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్టం లో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని కనీసం పర్యవేక్షణ చేసే సమయం కూడా ముఖ్యమంత్రి కి లేదని అలాగే సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అనుచరులకు అప్పనంగా కట్టాబేడుతున్నారని అక్కడ ఉన్న విద్యార్థులు మీద అక్రమ కేసులు పెట్టించి లాఠీ ఛార్జ్ చేసి దాడులు చెస్తున్నారని విమర్శించారు తక్షణమే ఈ నిర్ణయం ని వెనక్కి తీసుకుని ఆ భూములు యూనివర్సిటీ కి ఇవ్వాలని అన్నారు లేని యెడల రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మహేష్, పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బెజ్జరబోయిన మహేష్, ఉపాధ్యక్షులు గట్టు విశాల్ కార్యదర్శి వినయ్ యూత్ ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు నూనెముంతల విజయ్ సోషల్ మీడియా కన్వీనర్ ఎలాగందుల విజయ్ కో కన్వీనర్ అహ్మద్ నాయకులు మని కుమార్, బాకీ శ్రీధర్ అకిరెడ్డి శ్రవణ్ యేటా మల్లికార్జున, మాధా నరేష్, మాచగిరి, వీరారెడ్డి, కదిరే నవీన్, యేటా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం స్కీమ్ పేదలకు ఒక వరం..



**- పేదోళ్లకు సన్న బువ్వ అందించడమే ప్రభుత్వ లక్ష్యం..**

**- కలకోవగ్రామస్పెషల్ ఆఫీసర్ బుంగ రాజు**

**ప్రతిఒక్కరికి సన్నబియ్యం అందించడమేప్రభుత్వలక్ష్యం**

**- మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి"**

**మునగాల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):-**మునగాల:మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామాలలోపేద కుటుంబాలకు సన్న బువ్వ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలకోవ గ్రామ స్పెషల్ ఆఫీసర్ బుంగరాజు,పంచాయతీ సెక్రటరీ దొంగరి సైదులు,మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో ప్రభుత్వంప్రతిష్టాత్మకంగాచేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ,ఈపథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు పేద ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని.పేదోళ్ల కండ్లల్లో ఆనందంచూడడమే ప్రభుత్వ లక్ష్యమనితెలిపారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడాప్రజలకు సన్నబియ్యం అందించిన దాఖలాలులేవనిచెప్పారు.తెల్ల రేషన్ కార్డు కలిగిఉన్న ప్రతి కుటుంబానికి,ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ప్రతినెల సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు.ఈసన్నబియ్యం,స్కీమ్ ను ప్రతిఒక్కవినియోగదారుడు సద్వినియోగంచేసుకోవాలని కోరారు,ఈకార్యక్రమంలో,మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీనాయకులు గంధం సైదులు,మాజీ సర్పంచులు, మండవ సత్యనారాయణ, సిర్ర శీను, కొంపెల్లి వీరబాబు,గన్న నరసింహారావు, దొంగరి అప్పారావు,జూకూరి అంజయ్య,పాతకోట్ల నాగరాజు, పనస సింహాద్రి,కుడుముల వీరయ్య,దొంతగాని రవిబాబు,పనస పెద్ద శ్రీను,పనస చిన్న శ్రీను,గద్దల మోహన్ కుమార్,మునగలేటి వీరబాబు,ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డరపు నాగేశ్వరావు,పనస లక్ష్మినారాయణ,తొండల వీరయ్య,సురభి రమేష్, సంఘబంధం1వ అధ్యక్షురాలు పనస లక్ష్మి, డీలర్ పనస శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- పంజాల నరసయ్య గౌడ్**




**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి)**:ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ రంగ సత్యనారాయణ గౌడ్ ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్ డైరెక్టర్ రంగ స్వామి గౌడ్ లోడి శ్రీను గౌడ్ నాయకులు గుండెగాని ఐలయ్య గౌడ్ యువనాయకులు చెరుకు విష్ణు గౌడ్ చెరుకు శ్రీను గౌడ్ రాగటి సత్యనారాయణ గౌడ్ బూడిద శేఖర్ గౌడ్ నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు**

**అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా**




**కోదాడ టౌన్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలని అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కోదాడ ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్వింటాకు 2400 ధర చెల్లించి కొనాల్సిన ధాన్యాన్ని మిల్లర్లు కుమ్మక్కై కేవలం 2000 రూపాయలకే కొనుగోలు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బోరాలలో రైతులు తీసుకువస్తున్న ధాన్యానికి 70 కేజీల చొప్పున లెక్క కట్టి కేజీ కటింగ్ తీయడంతో పాటు అదనంగా 5 కేజీల కటింగ్ చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా హమాలీలు, గుమస్తా చార్జీల పేరిట బస్తాకు 17 రూపాయలు చొప్పున ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అదేవిధంగా మిల్లర్లను పిలిచి రైతులకు నష్టపోకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య, బద్దం వెంకటరెడ్డి, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ధరావత్ రాముజీ, గోపి, ఉదయగిరి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఈరోజు బ్లాక్ డే

**వర్ఫ్ సవరణ బిల్లు అమల్లోకి వస్తే ఉద్యమమే మార్గం**

**వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్**




**భువనగిరి,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)**వక్స్ సవరణ బిల్లు బలవంతంగా ఆమోదం పొందితే,దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు జరుగుతాయని ఇటీవల ఒక ప్రకటనలో,ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు ఖాలిద్ సైఫుల్లా రెహమాని హెచ్చరించారని గుర్తు చేస్తూ,యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ ప్రొటెక్షన్ కమెటీ జిల్లా అధ్యక్షులు బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ లను అణచివేసే,కుట్రలో భాగంగానే బిజెపి కేంద్ర ప్రభుత్వం వక్ఫ సవరణ,బిల్లును తీసుకొ చ్చిందని బీజేపీ ప్రభుత్వం పై మండి పడ్డారు.అదే విధంగా పార్లమెంట్ ముందుకు,వక్ఫ బిల్లు రావడం అంటే యావత్ భారతదేశానికి ఇవాళ బ్లాక్ డే అని తెలిపారు. అలాగే వర్క్ బిల్లును దేశంలోని 20 కోట్ల మంది వ్యతిరేకించినప్పటికీ పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్య విద్రోహ చర్య అని అన్నారు.ఇది కేవలం,వక్ఫ బిల్లు పోరాటం కాకుండా ముస్లిం మైనార్టీల ప్రయోజ నాలను దెబ్బతీసే వక్ఫ బిల్లుకు టిడిపి జనసేన పార్టీ మద్దతు పలకడం దారుణమని మండిపడ్డారు.ఇది రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధమని స్పష్టం చేసారు. సిక్కులు,క్రైస్తవులు,దళితులు సహా పలు వర్గాలు మద్దతు ఇస్తున్నాయని,ఇది మత పరమైన పోరాటం కాదని, ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా,చేపట్టేపోరాటమని ఈ పోరాటానికి అందరు కుల మతాలకు అతీతంగా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

# సూర్యాపేట జిల్లాలో 2,500 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ

**- రేషన్ షాప్ లో సన్నబియ్యం పంపిణి ని పరిశీలించిన**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):**ప్రతి ఒక్కరు రోజు సన్నబియ్యం తినాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రతి ఒక్కరికి 6 కేజీల ఉచితంగా సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 610 రేషన్ దుకాణాలలో రెండు రోజులలో 1.24 లక్షల మంది లబ్ధిదారులకి 2500 మెట్రిక్ టన్నుల పంపిణి చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.మంగళవారం సూర్యాపేట పట్టణం లోని రేషన్ షాప్ నెం:14 ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో బియ్యం నాణ్యత బాగుందా అని అడగగా గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం తినేవిధంగాలేవని ఇప్పుడు ఇస్తున్న సన్నబియ్యం నాణ్యతతోపాటు ప్రతి ఒక్కరు తినేలా చాలా బాగున్నాయని కలెక్టర్ తో సంతోషం గా చెప్పారు.తదుపరి రేషన్ షాప్ లో ఉన్న స్టాక్,బియ్యం నాణ్యత అలాగే ఈ పాస్ మిషన్ లో జరుగుతున్న లావాదేవీలు పరిశీలించారు.ఈ కార్యక్రమం లో డి టి నాగలక్ష్మి,రేషన్ డీలర్ అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కి మంత్రి పదవి కేటాయించాలి...

**- లోకాసానీ కృష్ణయ్య , నేరడు గొమ్ము కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**- దేవరకొండ,నేరేడుగుమ్ము ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి )**వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే దేవరకొండ ప్రాంతానికి మంత్రి పదవి కల్పించాలని దేవరకొండ నియోజకవర్గ నేరేడు గోమ్ము మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లోకాసానీ కృష్ణయ్య, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర రాజధాని కి 70 కిలోమీటర్లు దగ్గర దూరంలో ఉన్న దేవరకొండ ప్రాంతం అభివృద్ధికి అమడ దూరంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేవరకొండ ప్రాంతం జిల్లాగా ఏర్పడితే ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి



చెందుతుందని ప్రజలు ఆకాంక్షించిన గత ప్రభుత్వం నిరాశకే గురిచేసిందన్నారు. దేవరకొండ ప్రాంతం నుంచి ప్రజా నాయకుడు , నియోజకవర్గం సంక్షేమం కోరుకునే శాసనసభ్యులు బాలునాయక్ ని గెలిపించుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే వెనుకబడిన దేవరకొండ ప్రాంతానికి మంత్రి పదవి వస్తదని దాంతో వెనుకబడిన దేవరకొండ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని దేవరకొండ నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని, నియోజకవర్గ ప్రజలు కోరుకున్నారని దేవరకొండ నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని పేర్కొన్నారు. దేవరకొండ ప్రాంతంలో అత్యధికంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ ల జనాభాతో పాటు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి మంత్రి పదవి తప్పక ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ ప్రజలందరూ కూడా పార్టీలకతీతంగా మన దేవరకొండ ప్రాంతానికి శాసనసభ్యులు బాలు నాయక్ కి మంత్రి పదవి వచ్చే విధంగా నియోజకవర్గ యువతీ,యువకులు, ప్రజలు మద్దతుగా నిలబడి దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు.

## జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు

# అందరు సహకరించాలి



**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):** బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14 న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణలో తీసుకోని విజయవంతం చేసేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందువల్ల సంఘాల ప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రంగం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ముందుగా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ జయంతిల సందర్భంగా పారిశు ధ్యం,డెకరేషన్ ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం ఏర్పాట్లపై వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిల సందర్భంగా రిజిస్టర్డ్ సంఘం నుండి ఒకరికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని, డివిజన్ వారిగా ఉత్సవాలు నిర్వహించాలని, మర్రి గూడ జంక్షన్ కు అంబేద్కర్ జంక్షన్ గా నామకరణం చేయాలని, అంబేద్కర్ విగ్రహానికి బాబు జగ్జీవన్ విగ్రహానికి దండలు వేసేందుకు ఇబ్బంది ఉందని,ఆ సమస్య తొలగించాలని, అంబేద్కర్ కల్చరల్ భవనాన్ని బాగు చేయాలని,ఉత్సవాలకు హాజరయ్యే విద్యార్థులకు ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, టెంట్ వెయ్యాలని, రోడ్డు విస్తరణ సందర్భంగా తొలగించిన జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలను పునరుద్ధరించాలని, జయంతిలతోపాటు, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి రమేష్, జడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డి సి ఓ పత్యా నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## సన్న బియ్యం పేదలకు వరం: నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య



**నిడమనూరు,ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి)**:ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి పథకాన్ని ప్రవేశపెట్టారు.సన్నబియ్యం పేదలకు వరమని నిడమనూరు తహసీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు.బుధవారం నిడమానూరు మండలకేంద్రంలోని రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం తహశీల్దార్ కృష్ణయ్య ,కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ మేరెడ్డి వెంకట్ రెడ్డి లు స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రజలందరికీ మేలు జరిగేలా ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచ నతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించ బడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నరసింహచారి, ఉపసర్పంచ్ శేషరాజు దాసు,శేషరాజు శ్రీను ,మన్యం శంకర్, కళ్ళు పురుషోత్తం రెడ్డి, మోరా శంకర్, మెరుగు మధు, కోర్సు లింగయ్య,దాసు,గైకవాడ లక్ష్మీ నారాయణ,అనుముల శంకర్, మేరెడ్డి నోబుల్ రెడ్డి, గోగుల శంకర్,శివనాథ్ రెడ్డి , పగిల మహేష్, బాలు,బోడ సుమన్, ప్రహర్షి,శివ, రేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**యాదాద్రి(ఏప్రిల్ 02)వలిగొండ ప్రజాదర్బార్:** మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ పాపన్న తొలి బహుజన వీరుడు అని,ఆయన బడుగు బలహీనవర్గాల వారికి ఎంతో సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొండూరు అంజయ్య గౌడ్,ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గౌడ్,కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్,మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్,బందారపు లింగస్వామి గౌడ్,మారగోని నర్సింహా గౌడ్,బత్తిని సహదేవ్ గౌడ్,బత్తిని సత్యనారాయణ గౌడ్,కొండూరు భాస్కర్ గౌడ్,బత్తిని నరసింహ గౌడ్,కాసుల వెంకన్న గౌడ్,కొండూరు వెంకటేశం గౌడ్,పబ్బు మల్లయ్య గౌడ్,పబ్బు లక్ష్మయ్య గౌడ్,పాలకూర్ల వెంకటేశం గౌడ్,కొండూరు సాయి గౌడ్,మారగోని సత్యనారాయణ గౌడ్,పంజాల రమేష్ గౌడ్,బత్తిని శంకరయ్య గౌడ్,మారగోని బిక్షపతి గౌడ్,బత్తిని నరసింహ గౌడ్,కొండూరు సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలి

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోసాల శ్రీను**



**నిడమానూరు,ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి)**:చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోసాల శ్రీను అన్నారు.బుధవారం శాఖాపురం గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోసాల శ్రీను,స్థానిక నాయకులు కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ వాటిని ఎవరు తినటం లేదన్నారు.అవన్నీ రీసైక్లింగ్ అవుతున్నాయి.ఇలాంటి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ధనవంతులతో పాటు, బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు.పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు సన్న బియ్యం పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రీ పోతుల దేవయ్య, పోలేపల్లి ఇసాక్ , మోసాల సునితా,పోలేపల్లి మల్లేశ్వరి,గంట భాగ్యమ్మ,గణ్ పల్లి శ్రీను,తాటి బిక్షం రెడ్డి,గంట శ్రీను,ఇంద్రపల్లి శ్రీను, ఇరుగుల వెంకటమ్మ,అనుషా, డీలర్ జానకి,రాముడు తదితరులు,పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్యను అందించాలి

**విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించాలి**

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**

**ఘనంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం**

**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల భాయా పట్టణ మహిళా ప్రముఖులు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించి వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ నలుమూలల నుంచి వివిధ హోదాలలో సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కేంద్ర ప్రభుత్వం చేత మంజూరైన నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ పథకానికి ఎంపికైన 9వ క్లాస్ విద్యార్థిని భావనకు 12 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల, బంగారు నాగమణి, రిటైర్డ్ హెచ్ఎం ముత్తవరపు రామారావు, పుణ్యవతి స్వరూప,పార్వతి,అరుణ తదితరులు పాల్గొన్నారు.




## గానుగుపల్లి లో నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు

**- పోలీసుల తనిఖీలో భారీగా పట్టుబడ్డ స్పిరిట్**



**నాంపల్లి,ఏప్రిల్,02(ప్రజా జ్యోతి)**:నల్గొండ జిల్లాలో నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు. కనగల్ మండలం యడవల్లి గ్రామంలో భార్గవ్ ఇంట్లో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి.మద్యం తయారీకి ఉపయోగించే 1500 లీటర్ల స్పిరిట్ స్వాధీనం. బుధవారం నాంపల్లి గానుగుపల్లి లో పండ్ల వ్యాపారం చేసే రమేష్ కు చెందిన వ్యవసాయక్షేత్రంలో పోలీసుల రైడ్, పోలీసుల తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ స్పిరిట్.కీలక నిందితులు భార్గవ్,రమేష్ లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టిన పోలీసులు.నకిలీ మద్యాన్ని బ్రాండెడ్ బాటిల్స్ లో నింపి సొమ్ము చేసుకుంటున్న కేటుగాళ్లు.తయారు చేసిన మద్యాన్ని బెల్టు షాపులు,వైన్స్ లకు సరఫరా చేస్తున్నట్టు సమాచారం. గుట్టు చప్పుడు కాకుండా కొన్నేళ్లుగా దందా సాగుతున్నట్టు ఆరోపణలు. పోలీసులు విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## సీపీఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలోని భూమిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకాని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల అమ్మకాలను నిరసిస్తున్నామని అన్నారు. భూములను ప్రభుత్వం అమ్ముతూ విద్యార్థుల పైన అక్రమంగా కేసులను పెట్టించిందని వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి నాయకులు జంగారెడ్డి పాండురంగారెడ్డి అనసూయ సాయి వెంకటేషు శ్రీరాములు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**జై గౌడ సంక్షేమ సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ శ్రీకాంత్ గౌడ్**



**తుంగతుర్తి, ఏప్రిల్ 2, (ప్రజా జ్యోతి):**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం మనందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని జై గౌడ సంక్షేమ సంఘం సంస్కృతి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గీత కార్మిక కుటుంబంలో పుట్టి 16 వ శతాబ్దంలో దొరలను జాగిరుదారులను మొగల్ సైన్యాన్ని ముక్కుతిప్పలు పెట్టిన పోరాట ధీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం 12. మందితో మొదలుపెట్టి 12వేల మంది సైన్యాన్ని తయారుచేసి ఎన్నో కోటలను ఆక్రమించి పేదలకు పన్ను లేకుండా చేసిన మహోన్నత వ్యక్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ఒక సామాన్యుడు మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని రాజై పేద ప్రజల గుండెల్లో రాజుగా నిలిచిపోయిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.

# చలివేంద్రం ప్రారంభం



**చౌటుప్పల్ ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి )** మండలంలోని ఎల్లం బావి గ్రామంలో కంకల వెంకయ్య- లింగమ్మ ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ గుర్రం కొండల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.సమాజ శ్రేయస్సు దృష్ట్యా ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా చలివేంద్రం నిర్వాహకుడు క%శీ%కల బీరయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంది లక్ష్మారెడ్డి, గంజి కృష్ణ, కంది భూపాల్ రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, పన్నాల ప్రతాప్ రెడ్డి, సురకంటి రవీందర్ రెడ్డి, కంకల శ్రీశైలం, కంది మల్లారెడ్డి, గణేష్, శ్రీకాంత్, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఆకుల ముత్యం గౌడ్ కన్నుమూత.....


**ఆకుల ముత్యం గౌడ్ మరణం బీఆరెస్ పార్టీ కి తీరని లోటు**

**ఆలేరు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి**



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి):** ఆత్మకూర్ మండలం ఉప్పలపహాడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మరి కుటుంబాన్ని పరామర్శించారు. ముత్యం గౌడ్ సేవలు బీఆరెస్ పార్టీ కి కిరణ్ లోటని ఆమె మాట్లాడారు.. అదేవిధంగా బీఆరెస్ పార్టీ నాయకుల దాతల నుంచి 1,67,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సునీత గొంగిడి సునీత..అందజేశారు

## రాజీవ్ యువవికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



**హాలియా,ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఏర్పాటుచేసిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, ఎంపీడీవో సుజాత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1.50 లక్షల ఆదాయంలోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయ సర్టిఫికెట్ అవసరం లేదని,21 నుంచి 55 సంవత్సరాల లోపు వ్యవసాయేతర పథకమునకు,21 నుంచి 60 వరకు వ్యవసాయ సంబంధిత పథకానికి అర్హత ఉంటుందన్నారు.50 వేల రూపాయల రుణం అయితే 100% రుణమాఫీ,లక్ష లోపు రుణమైతే 90 శాతం మాఫీ 2 లక్షల రుణమైతే 80% మాపి,నాలుగు లక్షల లోపు అయితే 70% రుణమాఫీ ఉంటుందన్నారు.ఏప్రిల్ 14 తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులను చేసుకొని ఎంపీడీవో మున్సిపాలిటీ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# 'ఆపరేషన్ చెబుత్రా'.... న్యూసెన్స్ చేస్తే తాటతీస్తాం...!

**అర్ధరాత్రి ఆగడాల పై పోలీసుల స్పెషల్ డ్రైవ్**

**43మంది యువకులు, 21బైకులు స్వాధీనం**

**మైనర్లకు బండ్లు ఇస్తే... పెద్దలకు శిక్ష తప్పదు**

**- మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు**





**మిర్యాలగూడ,ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):** ఆధునిక పోకడలు... అరచేతిలో ఇంటర్నెట్ మాయాజాలం.. పెద్దల అదుపు, ఆజ్ఞలు లేకపోవడం... వెరసి కుర్ర కారు చెడు మార్గం వైపు ఆకర్షితులవుతున్నారని.... చిన్న వారు చేసిన తప్పు లకు పెద్దవారు బాధ్యులు గా మారే అవకాశం ఉందని.... అనునిత్యం పిల్లల ప్రవర్తన పై అప్రమ త్తంగా ఉండాలన్నారు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాలతో మిర్యాలగూడ పట్టణంలో బుధవారం రాత్రి 'ఆపరేషన్ చెబుత్రా' లో భాగంగా డి.ఎస్.పి ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించా రు.అర్ధరాత్రి బైకులపై హల్ చల్ చేస్తూ,నిర్జన ప్రదేశాల లో మద్యం, గాంజా సేవిస్తూ, బాటసారులపై దురుసుగా ప్రవర్తించే వారిని గుర్తించి 43 మంది యువకులను, 21 వాహ నాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మొదటిసారి పట్టుబడిన వారు కాబట్టి కౌన్సెలింగ్ తో సరిపెడుతున్నామని మరోసారి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుటుంబ సభ్యులను పిలిచి పిల్లల పట్ల శ్రద్ధ పెట్టాలని మందలించి పంపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా పేకాట , గంజాయి విక్రయాలు, సేవించడం, క్రికెట్ బెట్టింగ్ లు వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి వాటిపై ప్రజలు బాధ్యతతో పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సరైన కారణం లేకుండా రాత్రి వేళల్లో నెంబర్ ప్లేట్ లేని వాహ నాలు, సైలెన్సర్లను మార్చి పెద్ద చప్పుడుతో వాహనా లు నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. నిర్జన ప్రదేశాల లో మద్యం,గాంజా వంటివి సేవించడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చట్టాలు ప్రయోగిస్తామని తెలిపారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దన్నారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు దృష్టి సారించాలి :- యువతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగావ్యసనాలకు పాల్పడకుండా, ఆ మత్తు లో నేర ప్రవృత్తి కి పాల్ప డుతూ చట్ట వ్యతిరేకులు కాకుండా నిరంతరం కుటుంబ సభ్యులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి ఇబ్బం దుల పాలు కావొద్ద ని కోరారు. ఆపరేషన్ చెబూ త్ర నిరంతరం కొనసాగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్ సిఐలు మోతీరాం, సోమ నరసయ్య, రూరల్ సీఐ పి. నాగ దుర్గాప్రసాద్,ఎస్సైలు కృష్ణయ్య,లక్ష్మయ్య,వెంకటేశ్వర్లుసైదిరెడ్డి,సైదయ్య,భిక్షం సిబ్బంది పాల్గొన్నా రు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం






**కోదాడ టౌన్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి):** రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన విశ్రాంత ఉపాధ్యాయుడు సిరంగి నరసింహారావు, నాగు బండి శ్రీనివాసరావు లను రెడ్ క్రాస్,వాసవి వనిత క్లబ్, స్ఫూర్తి కిట్టి పార్టీ సభ్యులు పబ్బా గీత ఆధ్వర్యంలో బుధవారం అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. కోదాడలో జరిగిన రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య సంస్కృతిక పోటీలలో టెన్నికాయిట్ విభాగంలో సీరంగి నరసింహారావు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో అదేవిధంగా నాగు బండి శ్రీనివాసరావు పాటల పోటీల్లో తృతీయ బహుమతి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి శు భాకాంక్షలు తెలుపి వారిని ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించి మునుముందు జరిగే క్రీడా పోటీల్లో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్, వాసవి వనిత క్లబ్,స్ఫూర్తి కిట్టి పార్టీ పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి కి సంతాపంగా క్రిస్టియన్ల శాంతి ర్యాలీ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంతాపంగా నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం క్రైస్తవులు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహిం చారు. నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిల నుండి పెద్ద ఎత్తున హాజరైన క్రైస్తవులు పట్టణంలోని ఆర్ సి ఎం చర్చి నుండి సాగర్ రోడ్డు మీదుగా రాజీవ్ చౌక్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ముండ్ల గిరి కాంతయ్య ప్రధాన కార్యదర్శి చిలుక విద్యాసాగర్ లు మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ రెడ్డి పై సమగ్రంగా నిష్పక్షపాతంగా విచారణ చేసి, మరణానికి కారణాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకునే అవకాశం అన్ని మతాలకు కల్పించాలని కోరారు. క్రైస్తవ విశ్వాసులకు సంఘ కాపరులకు రక్షణ కల్పించాలని, చర్చల నిర్మాణాలకు నిర్వహణకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు పుట్ట రోశయ్య, దైద సైదులు, చెట్టుపల్లి హెంద్రీ మోజెస్, చార్లెస్ బెంజిమెన్, ఎర్రమళ్ళ దినేష్, కే ఎస్ విక్టర్, సాల్మన్, మట్టయ్య, కిరణ్ కుమార్, విల్సన్, ప్రవీణ్ కుమార్, అరుణ్ కుమార్,రవి కుమార్ జియన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మన ఆచార సంప్రదాయాలు పాటించాలి

**- ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి...**








**నడిగూడెం ,ఏప్రిల్ 02 ,ప్రజా జ్యోతి:** మండలంలోని కరివిరాల గ్రామంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల యందు ఉపాధ్యాయులు, విద్యార్థుల తో కలిసి సాంప్రదాయ బద్ధమైన దుస్తులు ధరించి, పాఠశాలకు హాజరైనారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, పిల్లలు అందరూ కలిసి తెలుగు సంవత్సరం తొలి పండుగ అయిన ఉగాది,ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ పండుగల గొప్పదనాన్ని గురించి పిల్లలకు వివరించారు. ఈ. ఈ కార్య క్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ యం. సాయి ఈశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్య బుద్ధులతోపాటు మన ఆచార సాంప్రదాయాలు తప్పక పాటించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం యస్ ఐ జి. అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు క్రమశిక్షణతో పాటు పండుగల ప్రతీకలు తెలుసుకోవాలని జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మరియు పిల్లలు పాల్గొన్నారు..

# మీసేవ సెంటర్ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీవో కృష్ణారెడ్డి




**భువనగిరి,ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణ మీసేవ సెంటర్,నిర్వాహకులతో రాజీవ్ యువ వికాసం పథకం పై ఆర్డీవోఆన్ లైన్ చేసే విధానం పై ఆర్డీఓ ఎం, కృష్ణారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం,రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ ఈడబ్ల్యుసి సంబం ధించిన నిరుద్యోగులకు యువ కులకు, విద్యార్థులకు ఉపాధి కల్పించడం,కోసం వాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతిష్టాపకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు,తేదీని ఈనెల 14 వరకు పొడిగిస్తూ మరియు ప్రభుత్వం ఆన్ లైన్ విధానంలో అనేక మార్పులను తీసుకు రావడం జరిగిందని ముఖ్యంగా,ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను నిరుద్యోగులు యువకులు విద్యార్థులుకు క్లుప్తంగా వివరించాలి,ముఖ్యంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఆన్ లైన్ అప్లై చేసుకోవడం కోసం 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ప్రభుత్వం ఏర్పడిన పుడు మీసేవ ద్వారా కులం సర్టిఫికేట్ తీసుకున్నట్లయితే అట్టి సర్టిఫికెట్ తోనే ఇప్పుడు రాజీవ్ యువ వికాస పథకం అప్లై,చేసుకొనుటకు అర్హులు మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లేని వాళ్లు కూడా ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవాళ్లు రేషన్ కార్డు నెంబర్ తో రాజీవ్ యువ వికాసం పథకాన్ని అప్లై చేసుకోవ డానికి అర్హులని అన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా గత ఐదు సంవత్సరాల క్రితం ఎస్సీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన వారు ఉన్నవాళ్లు అయితే ప్రభుత్వం రుణం పొందిన రోజు నుండి నేటి వరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయినట్లయితే ఈ రాజీవ్ యువ,వికాసం పథకానికి అప్లై చేసుకోవడానికి వాళ్ళు కూడా అర్హులని అన్నారు, ముఖ్యంగా మీ సేవ కేంద్ర కేంద్రాల ఆపరేటర్లు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన అర్జీదారులకు క్లుప్తంగా వివరించాలని లాభార్జన కోసం మీసేవ కేంద్ర ఆపరేటర్లు పనిచేయదు నిరుద్యోగులను యువకులను ఇబ్బందుల గురి చేయొద్దు ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను మీసేవ కేంద్రాలలో ఏర్పాటు చేయాలి అన్నారు.

# ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి



**వలిగొండ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి న్యూస్)** :ప్రభుత్వం గొర్రెల,మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని డివైఎఫై జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ అన్నారు.బుధవారం మండలంలోని గోకారం గ్రామంలో గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ ప్రభుత్వం గొర్రెల పంపిణీలో లబ్దిదారులకు నేరుగా ఇస్తామన్న నగదు పంపిణి చేయాలని,ముగా జీవాలకు ఉచిత భీమా ఏర్పాటు చేయాలని,గొర్రెలు,మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గ్రామాలలో విపరీతంగా పెరిగిన వీధికుక్కలను నివారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నారి వెంకటేష్,నారి రామస్వామి,మందుల యాదయ్య,రావుల ఈశ్వరయ్య,నారి నర్సింహ,బీరప్ప,రమేష్,బాలకృష్ణ,కొమ్ము నరేష్,కొండే నర్సింహ,కొండే చంద్రయ్య,కడగంచి శివయ్య,కొమ్ము యాదయ్య,మందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి: సీపీఎం




**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను కాపాడాలని, ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై బనాయించిన కేసులను ఎత్తివేయాలని సీపీఎం కోదాడ కార్యదర్శి ఎం.ముత్యాలు, పార్టీ జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను కాపాడాలంటూ బుధవారం పట్టణంలోని జాతీయ రహదారిపై పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తన ఖజానా నింపుకునేందుకు యూనివర్సిటీ భూములను అమ్మేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఆ ప్రయత్నాన్ని విరమించకుంటే సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని వారు అన్నారు. ఈ రాస్తారోకోలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా, నాయకులు దాసరి శ్రీనివాస్, జీ మరియన్న, ఏసోబు, ఏడుకొండలు, శ్రీనివాస్, సత్తిరెడ్డి, వెంకన్న, శరబంద రెడ్డి, రాంబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం భూముల ఆక్రమణ విరమించుకోవాలని సిపిఎం నిరసన



**వలిగొండ ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి న్యూస్):** ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ఆక్రమణలో విద్యార్థి సంఘ నాయకులను,సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల అక్రమ వేలం వేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని,అదేవిధంగా యూనివర్సిటీకి చెందిన 1500 ఎకరాల భూమిని వెంటనే యూనివర్సిటీకి రిజిస్ట్రేషన్ చేయాలని యూనివర్సిటీ భూముల రక్షణకై పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులపై రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తువేయాలని డిమాండ్ చేశారు.బిజెపి నాయకులకు రాజకీయ లబ్ధి కోసం కాకుండా బాధ్యతాయుతంగా యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి చెందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పైళ్ల గణపతి రెడ్డి,కందడి సత్తిరెడ్డి, కల్యూరి రామచందర్,దుబ్బ లింగం,గర్దాసు నరసింహ,చేగురి నరసింహ,రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, ద్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, మాడుగుల వెంకటేశం, మైసొళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పన కోసం పోలీసుల జాబ్ మేళా...!

## గొప్ప అవకాశం సద్విని యోగం చేసుకోవాలి...!!

**- డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):** కరుకు ఖాకీలకు చట్టాలను అమలు చేయడమే కాదు.. సామాజిక సేవ, బాధ్యత ఉందంటూ నిరూపిస్తున్నారు నల్లగొండ జిల్లా పోలీసులు..జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువ తేజం ' కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీఖున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిరుద్యోగ యువతీ యువకుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించ బడుతుందన్నారు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు.ఈ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని కోరారు.

దీనికి నిరుద్యోగ యువతీ యువకులుచేయవలసిన అంశాలు 1. కనీస విద్య అర్హత పదవ తరగతి ఉండి వారి యొక్క వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు చేసుకోవాల 2. వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నాయి.3. జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ, ఎలాంటి ఆలస్యంలేకుండా వెంటనే అపాయింట్మెంట్ లెటర్ మంచి శాలరీ ప్యాకేజ్ తో ప్రకటించ బడుతుందన్నారు. 4. నియోజకవర్గ పరిధిలోని నిరోద్యోగులు అధిక సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని కోరారు. యువత ఖాళీగా ఉంటూ చెడు ధోరణి వైపు వెళ్ల కుండా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరూ, వారి కుటుంబా నికి, సమాజానికి మేలు చేసేలా ఈ అవకాశం కలగజేస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## ఏఐవైఎఫ్ నూతన మండల కమిటి ఎన్నిక





**వలిగొండ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి న్యూస్):** మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాలులో బుధవారం ఏఐవైఎఫ్ మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా మండల నూతన కమీటిని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా మారోజు నర్సింహా చారి,కార్యదర్శిగా సుద్దాల సాయికుమార్,ఉపాధ్యక్షునిగా కూరెళ్ల దేవేందర్,సహాయ కార్యదర్శిగా గుండెగాని నాగరాజు,కోశాధికారిగా మేడి దేవేందర్ మరో కొంత మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సలిగంజి కృష్ణ కుమార్,బాలగోని రాజు,కందుకూరి వినయ్,సలిగంజి ప్రదీప్,మెట్టు లక్ష్మీనారాయణ,సంఘీ కృష్ణ,నార్కట్పల్లి మత్స్యగిరి,కట్ల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.


## సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మకం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వంలోని ప్రజా పాలనలో అందరికీ ఆహార భద్రత దేశంలోనే చారిత్రక నిర్ణయం అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ సన్నబియ్యం అనేది దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం గౌర్వకారణం అన్నారు. గురువారం రోజున పోచంపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభం కాబోతోందని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ నెంబర్లు ప్రజాలు అందరు పాల్గోనాలని విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పై అవగాహన



**చింతలపాలెం ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి అన్నారు. పిక్లా నాయక్ తండాలో బుధవారం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అంతిరెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండా ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా బ్యాంకింగ్ ఫ్రాడ్ లు, సోషల్ మీడియా మోసాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యపరంగా, భవిష్యత్తుపై పడే ప్రభావాన్ని వివరించారు. యువత ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి కధనానికి స్పందన

**- కల్వర్టులకు అడ్డుగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు**

**- ఇరిగేషన్ డిఈఈ రాజ వర్ధన్ రెడ్డి**



**చౌటుప్పల్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి ) :** ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితమైన ' ఆక్రమిస్తే అడిగే వారెవరు  అనే కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. కోయ్యల గూడెం రెవెన్యూ పరిధిలోని కిష్టయ్యకుంట నుండి వచ్చి నీటి కాలువకు అడ్డుగా, కల్వర్టు వద్ద మట్టి పోసి భవన  నిర్మాణలు చేపడుతున్నారని మంగళవారం నాడు ప్రజా జ్యోతి  దినపత్రికలో ఒక కథనం ప్రచురితమైంది.ఈ నేపథ్యంలో ఇరిగేషన్ డీఈఈ రాజా వర్ధన్ రెడ్డి,ఏఈలు పృద్వి, రాజ్యలక్ష్మి లు  కల్వర్టు వద్ద నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈఈ  రాజ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..చెరువు, చెరువు కాలువలు కల్వర్టుల వద్ద నిర్మాణలు  చేపడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ చేయాలి

**సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు**

**చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలి**

**రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం**

**ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి  సూచన**

**పలు చోట్ల సన్న బియ్యం పంపిణీ ప్రారంభం**

**ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన  కలెక్టర్**




**నల్గొండ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న అన్ని చౌక ధర దుకాణాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని  మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని, కొత్త రేషన్ కార్డులకు మీ - సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో పేర్లను సైతం మీ- సేవ కేంద్రాలద్వారా చేర్చుకోవచ్చని చెప్పారు. చనిపోయిన వారి  పేర్లను తామె స్వచ్ఛందంగా  రతియం కార్డుల నుండి తొలగిస్తామని, పారదర్శకంగా నిర్వహించే ఈ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, దీనికి అందరూ సహకరించాలని అన్నారు. ఇందుకుగాను రైతులు సన్నదాన్యాన్ని ఎక్కువగా పండించాలని ,సన్న ధాన్యం  ఉత్పాదన తక్కువ, నీటి వినియోగం ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాలుకు 2320 /- చెల్లిస్తూ.. 500/- రూపాయల బోనస్ సైతం  ఇస్తున్నదని, మధ్యాహ్నం భోజన పథకం ,హాస్టల్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు అన్నింటికి సన్న బియ్యం సరఫరా చేయడంతో పాటు, ఇకపై చౌక ధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున రైతులు సన్న ధాన్యం పండించాలని కోరారు. దర్తి ఆబా యోజన కింద గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, తిరుమలగిరి సాగర్లోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,ఈబిసి, ఓబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడగించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆదాయ, కుల ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తే  48 గంటల్లో  ఇవ్వాలని  తహసిల్దారును ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమాన్ని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ వాటిని ఎవరు తినటం లేదని ,అవన్నీ రీసైక్లింగ్ అవుతున్నాయని, అలాంటిది తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ధనవంతులతో పాటు, బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు.తమ ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని ,ఇందులో భాగంగానే ఉచిత బస్సు, 500/- రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, గృహ జ్యోతి, రైతులకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలన్నింటిని అమలు చేయడం జరుగుతున్నదని, ఈ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తిరుమలగిరి సాగర్ స్పెషలాఫీసర్, ఏపీ డి శారద, మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ తదితరులు మాట్లాడారు. గృహనిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్,స్థానిక తహశీల్దార్ తదితరులు ఉన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తహసిల్దార్ కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన  భూమి రెగ్యులరైజేషన్ పైలట్ ప్రాజెక్ట్, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సమీక్షించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎం ఎల్ ఏ  కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు చౌకధర దుకాణాన్ని ప్రారంభించి సన్న బియ్యాన్ని పంపిణీచేశారు.



# సన్న బియ్యం పంపిణీ లో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శం

- పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ
- సన్నాల పంపిణీ తో అక్రమ దందాకు అడ్డుకట్ట
- బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు





**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అనడానికి సన్న బియ్యం పంపిణీ నిదర్శనమని, కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం దేశానికే ఆదర్శమన్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో బుధవారం ప్రారంభించారు. ముందుగా నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం సంగమ క్షేత్రమైన వాడపల్లిలో, అడవిదేవులపల్లి మండల కేంద్రంలో, మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ బాపూజీ, నగర్ లలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద లకు ఆసరాగాఉండేందుకు రేషన్ లో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుకూలంగా లేకపోవడం తో బియ్యం తప్పు దారి పట్టించి కొందరు దందాలు చేసి డబ్బులుపోగుచేసుకుంటున్నారన్నారు. దీనివలనప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండాపోయేదన్నారు. ఈ పరిస్థితుల్లో పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించిందన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందని అన్నారు.గత పాలకులు 10 ఏళ్లలో రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన ఏడాది లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు. మహిళలకు , ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణ మాఫీ, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాల సబ్సిడి , నిరుద్యోగుల కోసం వేల ఉద్యోగ నియామకాలు, ఇప్పుడు నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ నీరు పెదలకు అండగా ఉందన్నారు.ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలను చేస్తుంటే ప్రతిపక్షం నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే పయత్నాలుచేస్తున్నారన్నారు.ప్రతి పక్ష నాయకులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టే విధంగా ప్రతీ ఒక్క నాయకుడు, ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు.అలాగే రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబం ఈ కార్యక్రమా న్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో 48 వేల రేషన్ కార్డులు ఉండగా, మరో ఏడు వేల రేషన్ కార్డులు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అందజేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మెహబూబ్ అలీ, తాజా మాజీ కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి, పొదిల వెంకన్న, జానీ, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు... రికమండేషన్లు నడవవు

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడం లో క్యాడర్ విఫలం
- వర్గవిభేదాలు సృష్టిస్తే ఎగబడతాం...
- పార్టీలో కొందరి తీరు పై ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆగ్రహం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):** ప్రజలు మనలను నమ్మి పట్టం కట్టారు... రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినా ప్రభుత్వము ప్రజా సంక్షేమం కోసం అద్భుతమైన పథకాల అమలు చేస్తుంది... కానీ వాటిని ప్రజల్లోకి తీసుకుపోయేందుకు క్యాడర్ లో కొందరు నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వారు పార్టీలో కొందరితో కలిసి వర్గ విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. అంటూ ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ తో కలిసి హాజరైన ఆయన పార్టీలో కొందరు తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి వేశారని, అయినప్పటికీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కానీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోకుండా కొందరు నాయకులు, కార్యకర్తలు షో చేస్తూ పబ్బంగడుపు కుంటున్నారని అన్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులు కొందరు పార్టీలో వర్గ విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని వారి ఆగడాలు చెల్లమన్నారు. అలాంటి వారిపై ఎగబడతామని గట్టిగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకే ప్రాధాన్యం ఉంటుందని, పదవులు వారికే దక్కుతాయని అన్నారు. కొందరు నాయకుల పేరు చెప్పి రికమండేషన్లు చేస్తే చెల్లవని అన్నారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో తప్పనిసరిగా కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఇప్పటినుండి ప్రతి ఒక్కరి వ్యవహార శైలిని గమనిస్తూ ఉంటామని అన్నారు.

## ఢిల్లీ బీసీల పోరు గర్జనలో పాల్గొన్న మిర్యాలగూడ బీసీ సంఘం నాయకులు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):** బీసీల రిజర్వేషన్ల సాధన కోసం బుధవారం న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో మిర్యా లగూడకు చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణన లో కుల గణన చేపట్టాల ని,తెలంగాణ అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో మరియు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42 శాతం పెంచుతూ చట్టం చేశారని ఈ 42 శాతాన్ని పార్లమెంట్ లో చట్టం చేసి బీసీ రిజర్వే షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వ రావు,ఎస్పీ నాయుడు, చేగోండి మురళి, నక్క నాగరాజు, యాదగిరి,శ్రీను,చిలుకూరి రాజేష్,హరితేజ,కృష్ణ తాడూరి సైదులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రద్దు చేయాలి



**కోదాడ టౌన్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** ముస్లిం మైనారిటీలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కోదాడ మండల ముస్లిం మైనారిటీ సెల్ ఆరోపించింది. వక్ఫ్ సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆ విభాగం బుధవారం కోదాడలో విలేకరుల సమావేశం నిర్వహించింది. నాయకులు మాట్లాడుతూ తమ ధన, మాన, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు ఏ విధంగా పాల్గొన్నారో అదే విధంగా ఈ సవరణ బిల్లు రద్దయేంత వరకూ అందరి సహకారంతో పోరాటం చేస్తామని అన్నారు. ఇది కేవలం వక్ఫ్ సవరణ బిల్లు రద్దు పోరాటమే కాదని రాజ్యాంగ పరిరక్షణ యుద్ధమని అన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు షేక్ బాజన్, ఖలీల్ మౌలానా, డాక్టర్ జబ్బార్, షేక్ అలీ, షేక్ నజీర్, షేక్ హమీద్, జానీ బాబా, డాక్టర్ గౌస్ అహ్మద్, మహమ్మద్ ముస్తఫా, సజావుద్దీన్, రఫీ ,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కంకణాలగూడెంలో నూతన బోరు మోటారు ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామంలో మంచినీటి ఎద్దడి నివారణ కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వేయించిన బోరుకు మోటార్ బిగించి బుధవారం ప్రారంభించారు. తీవ్ర నీటి ఎద్దడి గ్రామాన్ని రక్షించడానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బోరు వేసి మోటార్ బిగించి ఇవ్వడం పట్ల ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ కరెంటు ప్రజ్ఞా నాయక్, మాజీ సర్పంచ్ శైలజ సత్యనారాయణ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ఆర్డబ్ల్యూఎస్ జూనియర్ అసిస్టెంట్ ఎండి యూనస్, గ్రామ ప్రజలు సిరిపంగి పెంటయ్య, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):** వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని అంజలీ స్కూల్ ఎదురుగా నిర్మల హాస్పిటల్ సమీపంలో సట్టు లక్ష్మీ జ్ఞాపకార్థం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు.నేచర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.అనంతరం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రంను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తలమల్ల హసేన్,మట్టపల్లి సైదులు,వీరయ్య,మహేశ్వరి,చరణ్,మహేష్,జీవన్ ప్రసాద్,హరి ప్రసాద్,దయాం త్నం,దేవయ్య,పురుషోత్తం,సైదమ్మ, పద్మ,శంకర్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం ముఠా గుట్టు రట్టు

## 1500 లీటర్ల స్పిరిట్ స్వాధీనం



**నల్లగొండ జిల్లా:చండూరు ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** నకిలీ మద్యం ముఠా గుట్టును టాస్కోఫోర్స్ పోలీసులు రట్టు చేశారు .మంగళవారం రాత్రి నాంపల్లి మండలం గానుగపల్లి శివారులోని ఓ పండ్ల వ్యాపారి తోటలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి సుమారు 1580 లీటర్ల స్పిరిట్ స్వాధీనం చేసుకున్నారు. ఈ స్పిరిట్ తో నకిలీ మద్యం తయారీలో కనగల్ మండలం యడవెల్లి గ్రామంలో టిఆర్ఎస్ నేత భార్గవ్ చండూరు మండలంలోని రమేష్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టిన పోలీసులు నకిలీ మద్యాన్ని బ్రాండెడ్ బాటిల్ లో నింపి సొమ్ము చేసుకుంటున్నా కేటుగాళ్లు వివిధ మండలాలు పరిసర ప్రాంతాలలో బెల్ట్ షాపులకు వైన్స్ లకు సరఫరా చేస్తున్నట్లు ఈ గుట్టు చప్పుడు కాకుండా కొన్నేళ్లుగా సాగుతున్నట్లు ఆరోపణలు కాబట్టి పోలీసు అనుమానిత ప్రాంతాల్లో ఇంకా దాడులు జరుపుతూనే ఉన్నారు. ఇక పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# సన్న బియ్యం పథకం పంపిణీని ప్రారంభం

### - ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** పేదవారి ఆకలి తీర్చే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోతమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం కుప్పిరెడ్డిగూడెం,కేటీ అన్నారం,కాసరబాద్,కేసారం,ఇమాంపేట,కుడకుడ,దురాజ్ పల్లి రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పథకం పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయేలా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందేలా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.త్వరలో 10 లక్షల మందికి రేషన్ కార్డులు,అర్హులైన వారికి గృహాలు ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారని,దీని వల్ల పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సన్నబియ్యం లబ్ధిదారులు తీసుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో రకంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు.సన్న బియ్యంతో ప్రతి పేద వాడి కళ్ళలో ఆనందం చూడగలుగుతున్నామని అన్నారు.ఇది ప్రజా పాలన,ప్రజా ప్రభుత్వమని పేదవారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోతి గోపాల్ రెడ్డి,మద్దేబోయిన శ్రీనివాస్,అంజిరెడ్డి,ఎ ేములకొండ పద్మ,ఎలిమినేటి అభినయ్,తన్వీర్,చంచెల నిఖిల్ నాయుడు,బాలకృష్ణ, నర్సింగ్ మహేష్ గౌడ్,గొర్ల గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లా పోలీసు ఆధ్వర్యంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ నరసింహ.




**మునగాల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):-** మునగాల మండలం కలుకోవ గ్రామంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ప్రారంభించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు తెలియచేసారు. గతంలో ఎస్పీ కి కలిగిన అనుభవాల గురించి ప్రజలలో పాలు పంచు కున్నారు. నేను కూడా సామాన్య రైతు కుటుంబం నుండే వచ్చానని, కష్టపడి చదువుకుని ఈ స్థాయి లో ఉన్నానని., యువత కష్టపడి చదివి బంగారు బాటలు వేసుకోవాలనిక ోరుతూ, గ్రూప్ 2 సాధించిన యువకుడిని గ్రామ ప్రజల సమక్షంలో అభినందించారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పై జాగ్రత్త పడాలని, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ డయల్ 100 ను ఉపయిగించూలోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సహనం తో జీవించాలని అన్నారు.ప్రజలందరూ సమిష్టి కృషితో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఎస్పీ గ్రామంలో రిటర్డ్ టీచర్స్ వీరస్వామి, గురవయ్య లకు శాలువా కప్పి గ్రూప్ 2 సాధించిన గుండు లక్ష్మణ్ వర్మను అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్ఐ ప్రవీణ్ కుమార్, నడి గూడెం ఎస్ఐ అజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పథకం అమలు చారిత్రక నిర్ణయం:వేముల వీరేశం

### అరుహులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం



**చిట్యాల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలంలోని పట్టణ కేంద్రం, పెద్ద కాపర్తి గ్రామాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రజలకి నూతన రేషన్ కార్డులు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. అర్హులైన వారు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జి కృష్ణ నాయక్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,ఎంపీఓ సత్యనారాయణ,ఆర్ ఐ జానీ షరీఫ్, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం,టెంపుల్ చైర్మన్ చైర్మన్ ఓర్సు రాజు కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, అంతటి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు జడల పూలమ్మ, రేముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, అద్దెల లింగారెడ్డి,ఎస్.కె ఇబ్రహీం,బట్టు ఐలేష్,చెరకుపల్లి శ్రీశైలం,కొసనం అశోక్,నీలకంఠం లింగస్వామి,మిర్యాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలతో పోలీసులు మమేకం కావాలి

### పటిష్టంగా పోలీస్ ప్రజా భరోసా
### గ్రామ పోలీసు అధికారి వ్యవస్థ బలోపేతం చేయాలి
### సిఐ చరమందరాజు

**గరిడేపల్లి,ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** ప్రజలతో పోలీసులు మమేకం కావాలిని హుజూర నగర్ సిఐ చరమందరాజు అన్నారు.బుధ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను బలోపేతం చేసేలా ప్రణాళిక రూపొందించామని, సమస్యలు గుర్తించడం, చట్టాలు,భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమస్యలు సృష్టించే వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా నేరాలను అదుపుచేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు.యువత చెడు అలవాట్లకు పాల్పడకూడదని గంజాయి, మాదక ద్రవ్యాలు,డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు.పోలీస్ రికార్డులలో ఒక్కసారి పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు,విదేశాలకు వెళ్లే విషయంలో పాస్పోర్ట్,వీసా పొందే అనుమతులు ఉండవని ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు.మహిళలను వేధిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్ష పడేలా పోలీస్ దర్యాప్తు ఉంటుందని, సైబర్ మోసాలకు గురి కాకుండా అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు.నేరాలు-ఘోరాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు తెలుపవద్దని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్, హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య,పాలకీడు ఎస్ఐ లక్ష్మీ నరసయ్య,మఠంపల్లి ఎస్ఐ బాబు గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది,గ్రామ,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

